**196వ అధ్యాయం**

## ١٩٦ - بَابُ تَأْكِيدِ رَكْعَتَيْ سُنَّةِ الصُّبْحِ

## ఉదయపు నమాజులో రెండు రకాతుల సున్నత్ విషయమై తాకీదు

١١٠٠ - عن عائشةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبيَّ ﷺ كانَ لا يَدَعُ أَرْبَعاً قَبْلَ الظُّهْرِ، وَرَكْعَتَيْنِ قَبْلَ الغَداةِ. رواه البخاري.

1100. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) జుహ్రాకు ముందు నాలుగు రకాతులను, ఉదయానికి (ఫజ్రకు) ముందు రెండు రకాతులను ఎన్నడూ వదలిపెట్టేవారు కాదు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) జుహర్‌కు ముందు నాలుగు రకాతుల సున్నత్ నమాజును, ఫజ్రకు ముందు రెండు రకాతుల సున్నత్ నమాజును క్రమం తప్పకుండా పాటించేవారని ఈ హదీసులో చెప్పబడింది. ఇలాంటి నమాజులనే '**సునవె రవాతిబ్**' లేక '**సునవె ముఅక్కదా**' అని పిలుస్తారు.

١١٠١ - وَعَنْهَا قَالَتْ: لَمْ يكن النَّبيُّ ﷺ على شَيءٍ مِنَ النَّوافِلِ أَشَدَّ تَعاهُداً مِنهُ عَلى رَكْعَتَي الفَجْرِ. مُتَّفَقٌ عليهِ.

1101. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల (సున్నత్) నమాజ్ విషయంలో చాలా జాగ్రత్త వహించేవారు. ఆ విధంగా మరే నఫిల్ నమాజ్ విషయంలోనూ ఆయన అంత జాగ్రత్త కనబరిచేవారు కాదు. (బుఖరీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١١٠٢ ـ وَعَنها عَنِ النبيِّ ﷺ قالَ: «رَكْعَتا الفجرِ خيرٌ مِنَ الدُّنيا وَما فِيها» رواه مسلم. وفي روايةٍ: «لَهُمَا أَحَبُّ إِليَّ مِنَ الدُّنيا جَميعاً».

1102. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల (సున్నత్) నమాజు - ప్రపంచం మరియు అందులో ఉన్న వస్తువులన్నిటికంటే శ్రేష్ఠమైనది. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఆ రెండు రకాతులు నాకు ప్రపంచమంతటి కన్నా ప్రియమైనవి.

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١١٠٣ ـ وعَنْ أبي عبدِ اللهِ بلالِ بنِ رَباحٍ رضيَ اللهُ عَنهُ، مُؤَذِّنِ رسولِ اللهِ ﷺ أَنَّهُ أَتَى رَسُولَ اللهِ ﷺ، لِيُؤذِنَهُ بِصَلاةِ الغَدَاةِ، فَشَغَلَتْ عَائشةُ بلالاً بِأَمرٍ سَأَلَتْهُ عَنهُ، حتى أَصْبَحَ جِدًّا، فقَامَ بلالٌ فآذنَهُ بِالصَّلاةِ، وَتَابَعَ أَذَانَهُ، فلَمْ يَخرُجْ رَسُولُ اللهِ ﷺ، فَلَمَّا خرَجَ صَلَّى بالنَّاسِ، فَأَخْبَرَهُ أنَّ عَائشةَ شَغَلَتْهُ بِأَمرٍ سَأَلَتْهُ عَنهُ

1103. దైవప్రవక్త (సల్లం) గారి ముఅజ్జిన్ అయిన హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ బిలాల్ బిన్ రబాహ్ (రజి) కథనం ప్రకారం ఓ రోజు తను దైవప్రవక్త (సల్లం)కు ఉదయం నమాజు గురించి తెలియజేద్దామని ఆయన వద్దకు వెళ్ళారు. అప్పుడే హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) బిలాల్ (రజి)ని ఏదో విషయం అడిగారు. ఆయన ఆమె (ప్రశ్నకు జవాబు చెప్పే) పనిలో నిమగ్నులై ఉన్నంతలోనే బాగా తెల్లవారింది. ఇక అప్పుడు బిలాల్ (రజి) తేరుకొని దైవప్రవక్తకు నమాజ్ వేళ అయిందని తెలియజేశారు. ఎన్నోసార్లు తెలియజేశారు. అయినా ఆయన మాత్రం బయటికి రాలేదు.

మరికాసేపటికి బయటికి వచ్చి ప్రజలకు నమాజ్ చేయించారు. అప్పుడు

حَتَّى أَصْبَحَ جِدًّا، وَأَنَّهُ أَبْطَأَ عَلَيْهِ بِالْخُرُوجِ، فَقَالَ - يَعْنِي النَّبِيَّ ﷺ -: «إِنِّي كُنْتُ رَكَعْتُ رَكْعَتَي الفَجْرِ» فقال: يارسولَ الله! إِنَّكَ أَصْبَحْتَ جِدًّا! قَالَ: «لَوْ أَصْبَحْتُ أَكْثَرَ مِمَّا أَصْبَحْتُ، لَرَكَعْتُهُمَا، وَأَحْسَنْتُهُمَا، وَأَجْمَلْتُهُمَا» رواه أبو داود بإسناد حسن.

బిలాల్ (రజి) తనను అయిషా (రజి.అన్హా) ఒక విషయం అడిగారని, ఆమెకు జవాబు చెప్పే పనిలో నిమగ్నుణ్ణయి ఉండగా బాగా తెల్లారి పోయిందని దైవప్రవక్త (సల్లం)కు సంజాయిషీ చెప్పుకున్నారు. ఆ తర్వాత ఆయన ఆలస్యంగా బయటికి రావటానికి కారణమేమిటో అడిగారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ఆ సమయంలో నేను ఫజ్ర్‌కు సంబంధించిన రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేస్తూ ఉన్నాను" అని చెప్పారు. అందుకు బిలాల్ (రజి) 'ఏమైనప్పటికీ తమరు బాగా తెల్లారిన తర్వాతగాని బయటికి రాలేదు' అని అన్నారు. అప్పుడు ఆయన 'దీనికన్నా ఎక్కువ తెల్లారినప్పటికీ నేను ఆ రెండు రకాతుల సున్నత్ నమాజ్‌ను సక్రమంగా, అత్యుత్తమరీతిలో నెరవేరుస్తాను' అని చెప్పారు. (అబూదావూద్, ఆధారాలు హసన్ కోవకు చెందినవి)

*(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఫజ్ర్ వేళ చేయవలసిన రెండు రకాతుల సున్నత్ నమాజు ఘనత ఏమిటో దీని ద్వారా బోధపడుతోంది. అంతేకాదు, వాటిని అత్యుత్తమ రీతిలో, అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించాలని కూడా తెలుస్తోంది. మొత్తానికి ఇంతవరకు పేర్కొనబడిన హదీసులన్నీ రుజువు చేసేదేమిటంటే ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల సున్నతుకు ఎంతో విశిష్ఠత ఉంది. కనుక ఆ నమాజ్ చేయాలి. అలసత్వం, సోమరితనంతో దాన్ని నిర్లక్ష్యం చేయరాదు.